



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి :04 సంచిక : 358 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శనివారం జులై 25 2025


## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

-రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

-ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం

-నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు

-ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ

-2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య

ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా



చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విపక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

-తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్

-జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక

-ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కన్సల్టెన్సీలకు గుడ్ బై.. ఇక మా వ్యూహాలు మావే: -సజ్జల కీలక ప్రకటన

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ కార్యాచరణలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.



ఎన్నికల సమయంలో బయటి ఏజెన్సీలు, రాజకీయ వ్యూహకర్తలపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో అలాంటి వాటికి తావుండదని ఆయన స్పష్టం చేశారు. ఇకపై పార్టీని క్షేత్రస్థాయి నుంచి సొంతంగా నిర్మించుకోవడంపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామని తెలిపారు. సజ్జల మాట్లాడుతూ, “గతంలో ఎన్నికల సమయంలో టాస్క్ ఫోర్స్ లాగా బయటి సంస్థలపై ఆధారపడటం జరిగింది. అయితే ఇకపై వాటి అవసరం లేదు. మాకు ఇప్పుడు కావాల్సినంత సమయం ఉంది. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టంగా నిర్మించుకుంటున్నాం. టెక్నాలజీని వాడుకుని, పార్టీ అధినేత సందేశాన్ని నేరుగా కార్యకర్తకు చేరవేసేలా కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందిస్తున్నాం,” అని వివరించారు. ఏడాదిలోగా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాలనపైనే అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగా దృష్టి పెట్టడం వల్ల సంస్థాగత నిర్మాణంపై అనుకున్నంతగా దృష్టి పెట్టలేకపోయామని సజ్జల అంగీకరించారు. ఈ కారణంగానే ఎన్నికల సమయంలో బయటి సంస్థల అవసరం ఏర్పడిందని పరోక్షంగా తెలిపారు. ఇదే క్రమంలో విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ, పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు ఎవరినో సంతృప్తి పరచడానికే మాట్లాడుతుంటారని అన్నారు. వైసీపీలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే నాయకుడని, తామంతా ఆయనకు మద్దతుగా పనిచేసే సైనికులం మాత్రమేనని స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి కోటరీలు లేవని, ఆ ఆరోపణలను ఆయన ఖండించారు.

## పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుంది

### ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ - పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు.



పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు:

నాయకుడంటే ప్రజల తలరాతలు మార్చే చంద్రబాబులా ఉండాలి కానీ తలకాయలు తీసేలా ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ రోజు తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మంత్రి నిమ్మల మండిపడ్డారు. తలకాయలు అయినా, మామిడి కాయలు అయినా తొక్కించుకుంటూ పోతున్నాడని ఆరోపించారు. ప్రజల తలకాయలు తీసే నేత జగన్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తలను జగన్ అంతలా భయపెట్టాడని ఆరోపించారు.

**స్వల్పకాలంలోనే మంచి ప్రభుత్వమని పేరు..**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో స్వల్ప కాలంలోనే మంచి ప్రభుత్వమనే పేరు తెచ్చుకున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. వైసీపీ నేతలు తమ కక్షలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికే మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు.



# గతంలో ఒక్కఛాన్స్ అన్నోళ్లను నమ్మి.. నరకం అనుభవించారు. ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వానికి...

# నాయకుడికి అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : ప్రత్తిపాటి

- పేదలు ఆర్థికంగా బలపడాలంటే సుదీర్ఘకాలం చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలి :ప్రత్తిపాటి.
- అమరావతి.. పోలవరం పూర్తిచేసి.. ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు తపన పడుతుంటే, జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడు : ప్రత్తిపాటి.
- ప్రజల సంతోషాన్ని సహించలేని జగన్, తన అవినీతిమీడియాలో ప్రభుత్వంపై, పథకాలపై బురద జల్లుతున్నాడు : ప్రత్తిపాటి.

అక్షర విజేత సాతులూరు చందవరం
చంద్రబాబు అనుభవం.. అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు

ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్ ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

జగన్ వెయ్యి పింఛన్ ఐదేళ్లు పెంచితే.. చంద్రబాబు ఒకేసారి పెంచి, మాట నిలబెట్టుకున్నారు

ఒక్క సాతులూరులోనే నెలకు రూ.47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ప్రత్తిపాటి... రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్టేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నర్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధ, బయ్యన శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.అ



## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా సిల్ కంపెనీసహకారంతో 453 సైకిల్స్ పంపిణీ

అక్షర విజేత సంతమాగులూరు మండలం
బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం జడ్పీహెచ్ స్కూల్ మరియు కొమ్మాలపాడు యూపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఈ రోజు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా 453 సైకిల్స్ ను సిల్ కంపెనీ సహకారంతో ఉచితంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కోటేశ్వరరావు, హెచ్ ఎం లు ఖాసిం మరియు శ్రీనివాస్ , అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ లు జె కృష్ణ హరీష్, విష్ణుప్రియ , కోఆర్డినేటర్ డేవిడ్, హైస్కూల్ సిబ్బంది, మేలుకొలుపు సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## బైక్ దొంగల ముఠా గుట్టు రట్టు

### 51ద్విచక్ర వాహనాల స్వాధీనం చేసుకున్న పోలీసులు

అక్షర విజేత గుంటూరు
9మంది నిందితులను గుర్తించిన పోలీసులు,7గురు అదుపులోకి తీసుకున్న సిబ్బంది..నిందితులలో4గురికి మాదకద్రవ్యాలు కేసులలో ముద్దాయిలుగా గుర్తింపు..వాహనాలు దొంగతనం చేసిన వాహనాలను విడిభాగాలుగా తీసి అమ్మకం చేస్తున్న ముఠా...16సం. ల నుంచి20స%శీ%.ల వయసు ఉన్న యువత దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా...బాపట్ల,గుంటూరు జిల్లాకు చెందిన నిందితులు ఉండటం గమనార్హం..

## వేద స్కూలు,బోయపాలెం , సొలసలను విజిట్ చేసినస్పెషల్ ఆఫీసర్ ఎ.బాలసుబ్రహ్మణ్యం మరియు యంపిడిఓ జి. హేమలతాదేవి



అక్షర విజేత ఎడ్లపాడు మండలం
ఎడ్లపాడు మండల పరిధిలోని లింగారావుపాలెం హైస్కూలు, యం.పి.పి. స్కూలు (మెయిన్) సొలస మరియు వేద స్కూలు,బోయపాలెం లను ఈరోజు స్పెషల్ ఆఫీసర్ ఎ.బాలసుబ్రహ్మణ్యం విజిట్ చేయడం జరిగింది. లింగారావు పాలెం పాఠశాల లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థులను వారి సామర్థ్యాలను బట్టి షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్ గా విభజించి బోధించడాన్ని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల కృషిని మెచ్చుకున్నారు.యంపిపి మెయిన్ పాఠశాల,సొలస ను కూడా సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న పార్థీనియం మొక్కల తొలగించవలసినదిగా తెలియజేశారు.అందుకు మండల ఎన్జీఆర్ఎఫ్ సిబ్బంది సహకారం అందజేస్తామని మండల యంపిడిఓ జి. హేమలతాదేవి తెలియజేశారు.వేదా స్కూలు,బోయపాలెం సందర్శించి విద్యార్థుల విద్యాప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని ఇంకా మెరుగుపరచాలని తెలియజేశారు

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది. : ప్రత్తిపాటి

- అత్యవసర వైద్యచికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వసాయం ఎంతో ఉపయోగపడుతోంది : ప్రత్తిపాటి.
- ఆపత్కాలంలో మనకు అండగా నిలిచే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరం : ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులకు, అనారోగ్యబాధితుల కుటుంబసభ్యులకు అందించారు. 43 మంది లబ్ధిదారులకు రూ.24.13 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన ప్రత్తిపాటి లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు... తీవ్రమైన జబ్బులు... ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం కొత్త వెలుగులు నింపుతోందని ప్రత్తిపాటి చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, నాయకులు తదితలున్నారు



## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన పిల్లి కోటి



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటేశ్వరరావు ( కోటి ) , మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటి ని ప్రత్తిపాటి పుల్లారావు మరియు వివిధ హోదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, పిల్లి కోటి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని తెలిపారు.



## వైసిపి రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన చిక్కాలకు వైసీపీ శ్రేణుల అభినందనలు

-అభిమాన నేత చిక్కాల కు పుష్ప గుచ్చాలు

-శాలువాతో సత్కరించిన మండల వైసిపి నేతలు



అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా తాజాగానియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును మండల వైసీపీ శ్రేణులు పుష్ప గుచ్చాలు అందజేసిశాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత వైసీపీ కేంద్ర కార్యాలయం అమరావతి నుంచి తొలిసారిగా స్వగ్రామం మండలంలోని పెంటకోటకు చేరుకోగానే జడ్పీటీసీ లంక సూర్యనారాయణ,సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు,జిల్లా వైసిపి అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,ఇంకా సర్పంచ్ లు, ఎంపీటీసీలు సహా కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలతో తన స్వాగతం పలికారు. రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలోసర్పంచ్ లు పన్నీరు పాపారావు,కోడా కోటేశ్వరరావు, మేడిసెట్టి రామ గోవింద్, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, వంగలపూడి సరస్వతి రామరావు,చేపల నాగమణి తాతాజీ, పందిరి దర్మశ్రీ,ఎంపీటీసీలు సహామండల వైసిపి నాయకులు,అనుబంధ విభాగాల సభ్యులు,అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# ఎంఈవో తీరు బాధాకరం

## ఎస్ టి యు నాయకుడిని దుర్భాషలాడిన ఎంఈవో

## స్పందించని జిల్లా అధికారులు-సస్పెండ్ చేయాలంటూ ఎస్ టి యు డిమాండ్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఉపాధ్యాయుడిగా తనను తాను పరిచయం చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్లిన తన పట్ల తాడేపల్లిగూడెం ఎంఈవో వి. హనుమ అసహనంగా వ్యవహరించారని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేదాల ఉదయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం కపర్ధీ భవన్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి అయి ఉండి ఆ విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయుడితో ఇతర పనులకు వినియోగించరాదని కమిషనర్ ఆదేశాలు ఉన్నాయన్నారు. నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఎస్జీటీ ఉపాధ్యాయుడిని అసభ్య పదజాలంతో పిలవడం దారుణమన్నారు. దీనిపై ప్రశ్నించడం జరిగిందన్నారు. ఇదిలా ఉంటే ఈ నెల 15వ తేదీన ఒక ఉపాధ్యాయిని చైల్డ్ కేర్ సెలవు విషయంపై ఎంఈవో కార్యాలయానికి వెళ్ళామన్నారు. అయితే, అదే రోజు రాత్రి ఎంఈవో వి. హనుమ తనకు ఫోన్ చేసి ఇష్టా రీతిగా దుర్భాషలాడారని ఆరోపించారు. తదుపరి రోజు ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్టీయు నాయకత్వానికి విన్నవించామన్నారు. అయినా, కలెక్టర్, డీఈవో నుంచి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ఉపాధ్యాయినిల పట్ల సైతం అసభ్యంగా ప్రవర్తించడంతో ఆయనతో మాట్లాడేందుకు సైతం వారు భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ఎంఈవోను సస్పెండ్ చేయాలని ఎస్టీయూ తరఫున డిమాండ్ చేశారు. ఎస్ జి టి ఉపాధ్యాయుడు కే గంగరాజు మాట్లాడుతూ 6 ఏళ్ల వేతన స్కేలు స్థిరీకరణ విషయంలోనూ సదరు ఎంఈవోకు సొమ్ములు ఇస్తే పని అయిపోతుందని ఒక ఉపాధ్యాయుడు చెప్పడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ తప్పు చేయకుండా షోకాజ్ నోటీసు ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన బాధ భరించలేక డిప్యూటేషన్ పై కస్పా పెంటపాడు వెళ్లినట్లు తెలిపారు. ఎంఈవో తీరు బాగోలేదని తెలిపారు. ఎస్ టి యు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొడమంచిలి శ్రీనివాస్, కంకిపాటి గంగరాజు, పెంటపాడు మండల శాఖ అధ్యక్షుడు పైడారావు, ఉపాధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు, పెంటపాడు మండల కార్యవర్గ సభ్యుడు రజనీకాంత్, నూకారపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

అక్షర విజేత గుడిబండ

2024 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని వైసిపి నాయకులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుడుమాల తిప్పేస్వామి లకు సూచించారు శుక్రవారం గుడిబండ లోని ప్రెస్ క్లబ్ లో వైయస్సార్సీపి మండల కన్వీనర్ డిఎల్ ఎంజాయ్ గౌడ్ నాయకులు తిప్పే స్వామి బోరప్ప నాగరాజు భోజరాజు తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు అపద్ధపు హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా నీరుగారిస్తున్నారని ఆరోపించారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు అన్నదాత సుఖీభవ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 1500 రూపాయలు తదితర పథకాలను ఎన్నికల్లో హామీ ఇచ్చారని అయితే వాటిని అమలు చేయకుండా కాలాన్ని వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు వ్యవసాయ శాఖ మంత్రి గత రెండు రోజుల క్రితం మహిళలకు 1500 రూపాయలు అందజేస్తే రాష్ట్రాన్ని అమ్మల్సి పరిస్థితి వస్తుందని బహిరంగ సభలో తెలియజేశారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వైసిపి సమన్వయకర్త ఈరలకప్ప పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు ఎమ్మెల్యే గారు ప్రభుత్వము నుంచి నిధులు తీసుకువచ్చి మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఇతవు పలికారు టిడిపి పార్టీ ఎన్నికల్లో అభ్యర్థిని ప్రకటించి నెల రోజులపాటు గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేశారు టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లు ఇద్దరూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి బహిరంగ సభలో తెలియజేసిన మాటలు మార్చి ఇంకొకరికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్సీపి అభ్యర్థిగా ఈరలకపను ప్రకటించి ఎన్నికల బరిలో నిలబెట్టారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారమే మా పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు వైయస్సార్సీపి



సమన్వయకర్త ఈరలక్కప్ప పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు మడకశిర ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తే ప్రతిపక్ష పార్టీ అయినా వైసీపీ కూడా సహకరిస్తుందని టిడిపి నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కార్మికులకు వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలి....

### -సిఐటియు మండల కార్యదర్శి పద్మ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో మండల మహాసభ వేయడం జరిగింది.
ఈ మహాసభకు సిఐటియు కోటనందూరు కార్యదర్శి ఎస్ కే పద్మ ముఖ్యఅతిథిగా వహించారు.
సిఐటియు కార్యదర్శి ఎస్ కే పద్మ , పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు కార్యదర్శులు టి.ముసలయ్య,అయినవిల్లి.శేఖర్ టీ .రాంబాబు మాట్లాడుతూ కనీస వేతనాలు 26,000అమలు చేయాలని ,5 వ తేదీ లోపే వేతనాలు ఇవ్వాలని, పీఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని,సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని,కొబ్బరి నూనె,చెప్పులు ఇవ్వాలని, ఇవ్వాలని,వర్షాకాలం రెయిన్ కోర్ట్ ఇవ్వాలి, పని భద్రత కల్పించాలి ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపుల ఆపాలని ,మరియు గ్లౌజులు సబ్బులు సానిటేషన్ ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం 10 మంది తో కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులుగా టీ ముసలయ్య , కార్యదర్శిగా అయినవిల్లి.శేఖర్ ఎన్నికయ్యారు .కార్యక్రమంలో గుండుకపల్లి మరినయ్య, కాపారపు .నూకరాజు, కాపారపు.లాజరు, ఎం. శ్రీను, శివచలం,కన్నారావు,పిల్లి.సత్తిబాబు, మహాలక్ష్మి ,సత్తిబాబు,దేవుడు,నూకరాజు, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.







## పాయకరావుపేటలో చురుగ్గా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

### పలు వార్డులలో విస్తృతంగా పర్యటించిన టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు వరహాలు బాబు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో విస్తృతంగా పర్యటించారు.పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టిడిపి నేత వరహాలు బాబు టిడిపి శ్రేణులతో కలిసి లింగాల తోట కాలనీలో గల 81,82 బూత్ లు సహా దుర్గా నగర్ కాలనీలోని 83,84 బూత్ లలో విస్తృతంగా పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తరలి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల గురించి కాలనీవాసులకు వివరించారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు పట్టణంలోని కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు పి.రమాకుమారి,టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,లెక్కల గోవింద్,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు,వీషం మహేశ్ ,పల్ల శ్రీను,శివాజీ సహా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



**పోపూరి సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**

అక్షర విజేత ఎడ్లపాడు
చిలకలూరిపేట నియోజకవర్గం, యడ్లపాడు మండలం, యడ్లపాడు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పోపూరి ప్రసాద్ తల్లి పోపూరి సీతమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్ , కందుల రమణ, గట్టినేని రమేష్ , పోపూరి రత్తయ్య, రాఘవయ్య వెంకయ్య నాగేశ్వరరావు వేణు , ఉప్పలపాటి శ్రీనివాసరావు మరియు గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు..

## రాష్ట్ర వైసిపి నేత చిక్కాలను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి

### అభిమాన నేత చిక్కాల కు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించిన వైసిపి శ్రేణులు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :వైసిపి రాష్ట్ర కార్యదర్శిగానియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావును మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి వైసీపీ శ్రేణులతో కలిసి ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసిశాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత అమరావతిలో గలవైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి తొలిసారిగా శుక్రవారం స్వగ్రామం మండలంలోని పెంటకోటకు విచ్చేసారు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి సహా ఆపార్టీ నేతలు,కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలోఎంపీటీసీ పులగల రాంబాబు,ఆ పార్టీ నాయకులుబోడపాటి గోవిందు, పులగల రాము,గుడబంటి రమేష్,బోడపాటి దుర్గసహా కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు





## రాష్ట్ర వైసీపీ నేత చిక్కాలను అభినందించిన వైసీపీ నేతలు

### అభిమాన నేత చిక్కాల కు పుష్ప గుచ్చాలు శాలువాతో సత్కరించిన వైసిపి నేతలు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావును వైసీపీ శ్రేణులు పుష్ప గుచ్చాలు అందజేసిశాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత వైసీపీ కేంద్ర కార్యాలయం అమరావతి నుంచి తొలిసారిగా శుక్రవారం స్వగ్రామం మండలంలోని పెంటకోటకు విచ్చేసారు. ఈ విషయం తెలిసిన మండల వైసిపి సీనియర్ నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీనివాస్,అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర్రావు, పిఎసిఎస్ మాజీ చైర్పర్సన్ దేవవరపు రాజేష్ ఖన్నా తదితర నేతలు,కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.వైసిపిరాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలో పేట వార్డు సభ్యులు జగత శ్రీనివాస్ సహా అభిమానులు పలువురు పాల్గొన్నారు.





## పెద్దేరు.జలాశయం కు జలహారతి.

### -నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు.



అక్షర విజేత మాడుగుల
మండలం లో జాలంపల్లి పంచాయతీ సమీపంలో వున్న తెన్నేటి విశ్వనాదం (పెద్దేరు) జలాశయం వద్ద జలహారతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై జలాశయం నీటిని విడుదల చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అయా సీజన్లో పుష్కలంగా సాగునీరు. అందించాలని లక్ష్యంగా పెట్టుకొని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం కోట్లరూపాయలు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం చిన్న పాటి మరమ్మతులు చేపట్టి డిసెంబర్ నుండి పూర్తి స్థాయి పనులు చెపడతామని తెలిపారు.అలాగే హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ జలాశయానికి నిధులు మంజూరు చేసెందుకు ఎమ్మెల్యే బండారు ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమం లొ ఎంపీపీ రాజారామ్ జె డ్పిటిసి రమణమ్మ. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. టీడీపీ నాయకులు సహకార సంఘాల చైర్ పర్సన్లు ఉండూరు దేముడు.నందారపు సన్యాసిరావు. కొట్నాల త్రినాదరావు. మజ్జి తాతబాబు. పీ వి వరహాల నాయుడు. తలారి రమేష్. పడాల చాణక్య.టీడీపీ నాయకులు. పుప్పాల రమేష్.మజ్జి తాతబాబు. వడ్డి రాజ్ కుమార్. మజ్జి లక్ష్మణరావు. జాలంపల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబుకే సాధ్యం

**- ప్రగతి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- 13 లక్షల రూపాయల తో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన.**

**-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









కందుకూరు,
రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించగల ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలో 6వ వార్డు మక్కా మసీదు వద్ద జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రగతి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది లోనే చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు..వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అందకపోతే వాటిగల కారణాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు... ఎవరైనా అర్హులు ఉండి పథకాలు అందరితో వారి వివరాలను సేకరించాలని అధికారులు ఆదేశించారు.వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్టయితే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు..పట్టణంలోని మక్కా మసీదు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మిస్తున్న 13 లక్షల రూపాయల సి.సి డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు...పట్టణంలో రోడ్ల వెడల్పు డివైడర్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పట్టణాన్ని అత్యంత సుందరీకరణంగా తయారు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గతంలో స్కూలుకు వెళుతున్నప్పుడు దొరికిన బంగారాన్ని పోలీస్ స్టేషన్ లో అప్పుజెప్పి బాధితులకు అందేలా సహాయం చేసిన 6వ వార్డుకు చెందిన విద్యార్థి సోహెల్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ వార్డు నాయకులు షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, సయ్యద్ అహ్మద్ బాషా, నసీర్, సలాం, దావూద్ అస్మత్, షేక్ మియా, రాజు, దావూద్ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రూబీ, ఖాదర్ బాషా జియావుద్దీన్ నజీర్, కరిముల్లా, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడ మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, కల్లూరి శైలజ, ఏస్తేరమ్మ, కంసాని మయూరి ద్రాక్షాయని, రసూల్ బి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# చిలకలూరిపేట పట్టణంలో కొనసాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

అక్షర విజేత చిలకలూరిపేట
పట్టణంలోని 25, 26 ,27 ,28 ,29 వార్డులలో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు
వార్డులలో ఘన స్వాగతం పలికిన మహిళలు, టీడీపీ నాయకులు
ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాయా లేదా అని మహిళలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వార్డులలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అవినీతి చేసే నాయకులను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని సుపరిపాలన కావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆకాంక్షించారు ఎన్నికలలో ఇచ్చిన హామీల లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రవేశపెడుతున్నామన్నా ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు ,కౌన్సిలర్లు ,క్లస్టర్ ఇన్చార్జిలు ,తదితరులు పాల్గొన్నారు

# విజయలక్ష్మి జ్యుయాలరీ 40వసంతాలు

**శ్రవణం మహాసేల్ కౌంటర్ ను ప్రారంభించిన మాజీ**

**మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణం, షరఫ్ బజార్ లోని, విజయలక్ష్మి జ్యుయాలరీ 40వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, షోరూం అధినేత పొట్టి రత్నబాబు ఆధ్వర్యంలో శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రవణం మహాసేల్ కౌంటర్ ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

# ప్రతీ విద్యాసంస్థలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ శాఖలు ప్రారంభించాలి

**-ప్రతీ విద్యార్థికి ప్రాథమిక చికిత్సపై శిక్షణ ఇవ్వాలి**

**-ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ**

కావలి,
కావలి డివిజన్ లోని ప్రతీ ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ శాఖలు ప్రారంభించాలని ఆర్డీఓ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు యం సన్నీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆర్డీఓ కార్యాలయ సమావేశమందిరంలో డివిజన్ లోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ లతో జూనియర్ రెడ్ క్రాస్ మరియు యూత్ రెడ్ క్రాస్ లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెడ్ క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ జీన్ హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మరియు జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థికి ప్రాథమిక చికిత్స, సీపీఆర్ ( గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు పునర్జీవం చేసే ప్రక్రియ ) నేర్పించాలని, అందుకు కావలి రెడ్ క్రాస్ సహకారం అందిస్తుందని అన్నారు.రెడ్ క్రాస్ రిసోర్స్ పర్సన్ యస్కె అబ్దుల్ కలాం జూనియర్, యూత్ రెడ్ క్రాస్ పనివిధానం, మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఉపవిద్యాశాఖాధికారి యం హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్ధి దశలోనే కొంతమంది దురవ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిసలుగా మారి జీవితాలు కోల్పోతున్నారని, బాల్యంలోనే రెడ్ క్రాస్ లాంటి మానవత, సేవ, ఆరోగ్య పరిరక్షణ, అంతర్జాతీయ స్నేహంలపై అవగాహన కల్పించే సంస్థలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పి శ్రీధర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఇలింద్ర శ్రీవాణి, జనిగర్ల మనోహర్, జూనియర్ రెడ్ క్రాస్ పర్యవేక్షకులు బెజవాడ ప్రసన్న కుమార్, కన్వీనర్లు గాదిరెడ్డిహరనాథ్, పి సాయికుమార్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ యన్ ప్రణీత్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, మండల విద్యాశాఖాధికారి గోవిందయ్య, వివిధ కళాశాలలు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.






# నేడే జిల్లాలో రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పిఆర్ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన

**నెల్లూరు రూరల్, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో పర్యటించనున్న మంత్రి**

నెల్లూరు, : రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పి ఆర్ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ మండల పరిధిలోని 17వ డివిజన్ వడ్డిపాలెంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. అనంతరం 12.30 గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులోని యాదవ బజార్లో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 4.30 గంటలకు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారు

# ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత పర్యాటక అభివృద్ధికి కేంద్రం నుండి రూ. 780 కోట్లు మంజూరు

కావలి
ఆంధ్రప్రదేశ్ వీరప్రాంత పర్యాటక
అభివృద్ధికి కేంద్రం మంజూరు చేసినవి.

1. తీరప్రాంత అభివృద్ధికి కేంద్ర పర్యాటక శాఖ పలు పథకాల వివరాలు కోరిన ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్
2. నెల్లూరు%-%ఇస్కపల్లి మార్గానికి రూ. 49.55 కోట్లు పూర్తి వినియోగం
3. బాపట్ల సూర్యలంక బీచ్‌కు రూ. 97.52 కోట్ల భారీ కేటాయింపు
4. బౌద్ధ, ఆధ్యాత్మిక కేంద్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత
5. గండికోట, రాజమహేంద్రవరం ప్రాజెక్టులకు రూ. 113 కోట్లకు పైగా
6. ప్రమోషన్, ప్రచార కార్యక్రమాల్లో తీర ప్రాంతాలకు ప్రాధాన్యత
7. పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులకు దారితీసే విధంగా అభివృద్ధి

రాజ్యసభలో 24 జూలై 2025న రాజ్యసభ ఎంపీ శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో భారీ స్థాయిలో నిధులు కేటాయించిందని తెలిపారు.
స్వదేశ్ దర్శన్ పథకం కింద 2014%-%15 లో కాకినాడ %-%హెూప్ ఐలాండ్ %-% కోరింగ వన్యప్రాణి అభయారణ్యం %-% పసర్లపూడి %-% అదూరు %-% సూర్యనాం %-%కోటిపల్లి మార్గ అభివృద్ధికి రూ. 67.83 కోట్లు మంజూరు చేసి పూర్తిగా వినియోగించారు. అదే విధంగా, 2015%-%16లో నెల్లూరు %-% పులికాట్ సరస్సు %-% ఉబ్బలమడుగు జలపాతాలు %-% నేలపట్టు - కొత్తకొడూరు %-% మైపాడు %-% రామతీర్థం %-% ఇస్కపల్లి మార్గ అభివృద్ధికి రూ. 49.55 కోట్లు మంజూరు చేసి పూర్తిగా వినియోగించారని తెలిపారు. ఇటీవల స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద 2024%-%25లో బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్లు మంజూరు చేశారని, అరకు బొర్రా గుహలు, లంబసింఘి ప్రాంతాల్లో కూడా బౌద్ధ పర్యాటక ప్రాజెక్టులు చేపట్టబడ్డాయిని తెలిపారు. %జదీణణ% పథకం కింద అహెూబిలం, నాగార్జునసాగర్ లో కూడ అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసిందని చెప్పారు.రాజమహేంద్రవరం %-% అఖండ గోదావరి, గండికోట ఫోర్ట్ వంటి ప్రాజెక్టులకు “%హజూవషెఖుశ్రీ ఘాంంఅర్ఖుఅషెవ టశీతీ ఝుజూఝుశ్రీ ×అజవర్ఎవత్%” పథకం కింద రూ. 113.75 కోట్లు మంజూరు చేసామని సమాధానం ఇచ్చారు. ప్రచారపరంగా కేంద్రం దేశీయ, అంతర్జాతీయ మాధ్యమాలలో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలను విస్తృతంగా ప్రాచుర్యంలోకి తీసుకెళ్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ తెలిపారు.బీద మస్తాన్ రావు యాదవ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, రాష్ట్రానికి మరిన్ని ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# హై స్కూల్ సంఘం పరిధిలో బాబు షూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమం

**- మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు - రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనుకోటి**



ఉలవపాడు, జూలై :-24
గ్రామంలోని 2 వార్డు హైస్కూల్ సంఘం పరిధిలోని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసలు గురించి తెలియచేయడం జరిగింది. రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీ తోట మల్లికార్జునరావు, యూత్ ఆధ్యక్షుడు మద్దసాని నవీన్, మర్లపాటి ఆదాం, కోటు కోటిలింగం, వెంకన్న, తిరుపాలు, జంపని అనురాధ, వెంకటరామిరెడ్డి, ఏ. శ్రీనివాస్, వై. మాధవరావు, ఎం సుబ్బారావు, సయ్యద్ దస్తగిరి, ఆర్. వీరేంద్ర, కె. రవి, కె. ఇమ్మనియేలు, పి.మాలకొండయ్య, సాహుల్, మదన్మోహన్, ఏడుకొండలు, సుల్తాన్, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.